క్లుప్తంగా

నందివనపర్తిలో వైద్య శిబిరం



శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ ఇందిరా

యాచారం: మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నస్దిక్‌సింగారం ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ ఇందిరా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద మందులు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈర్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి పెద్దపీట



డ్రైనేజీ పైపు లైన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

తుర్కయంజాల్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉండడంతో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కె.అమరేందర్‌రెడ్డి తెలిపారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆయన గురువారం మునగనూర్‌లోని పలు కాలనీల్లో డ్రైనేజీ లైన్‌లు, పార్కులను పరిశీలించారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కంచాలని సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, సిబ్బంది బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని ఎల్మినేడు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. సంఘ సేవకుడు, బీసీ సంఘం నాయకుడు బజారు భిక్షపతి కుమార్తె దీక్షిత ఇటీవల అకాల మరణం చెందింది. ఆమె జ్ఞాపకార్థం నోట్ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంఖాల శేఖర్‌రెడ్డితో కలిసి భిక్షపతి అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు నర్సింహ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రమణ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో పర్యావరణంపై సదస్సు



సర్వే వివరాలను ఎంఈఓకు అందజేస్తున్న కోఆర్డినేటర్ రజనీకాంత్

యాచారం: మండల పరిధిలోని గునుగల్ ఉన్నత పాఠశాలలో గురువారం పర్యావరణపై సదస్సు నిర్వహించారు. స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్(సీజీఆర్) పర్యావరణ సంస్థలు సంయుక్తంగా యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రామ్‌లో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రజనీకాంత్ బేస్ లైన్ సర్వే నిర్వహించి వివరాలను ఎంఈఓ పాండురంగారెడ్డికి అందజేశారు. పాఠశాలలో వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్, డిక్లేర్ నో ప్లాస్టిక్ జోన్, డిక్లరేషన్ ఆఫ్ మదర్ ట్రీ, కిచెన్ గార్డెన్, సాయిల్ అండ్ సీడ్ తదితర విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయకుమారి, జ్యోతి రాణి, జంగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే

చేవెళ్ల: గోల్కొండలో గురువారం ప్రారంభమైన తొలి బోనం వేడుకల్లో నియోజకవర్గ అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదాంబిక అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్, చేవెళ్ల నాయకుడు మర్పల్లి కృష్ణారెడ్డి, షాబాద్ నాయకుడు కుమ్మరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో పూజలు

షాద్‌నగర్: ఆషాఢమాసం పురస్కరించుకొని గురువారం ఫరూఖ్‌నగర్‌లోని 12వ వార్డులో గల పోచమ్మ దేవాలయంలో సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భగా అమ్మవారికి అర్చన, అభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కానుగు అంతయ్య, ఆకుల ప్రదీప్, నంద కిషోర్, దిలీప్, కత్తి శేఖరప్ప, సుదీప్ జాదవ్, అభిలాష్, ప్రవీణ్, శివయ్య, ఆజయ్య, కిరణ్, రాజు, కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు



ఇబ్రహీంపట్నం: ప్రశంసాపత్రాలు చూపుతున్న విద్యార్థులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది

ఇబ్రహీంపట్నం: మాదక ద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.రాధిక సూచించారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోస్టర్ మేకింగ్, స్లోగన్ కాంపిటీషన్, షార్ట్ ఫిలిం, క్విజ్, కవితలు, వ్యాసరచనల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువతపైనే ఉందన్నారు. అలాంటి వారు వ్యసనాలకు బానిసైతే ఇటు కుటుంబానికి, అటు సమాజానికి తీరని నష్టం కలుగుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.డీవీ రావు, డా.శంకర్, టి.కృష్ణ, డా.మాధవి, రాకేష్‌భవాని, డీఎస్ఎస్ఆర్ కృష్ణ, రమేష్, డా.రచన, డా.నీలిమ, కరుణా, డా.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని బీసీ బాలుర హాస్టల్‌లో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

డ్రగ్స్‌తో జీవితాలు చిత్తు

కడ్తాల్: మాదక ద్రవ్యాలను అరికట్టాడానికి ప్రతిఒక్కరూ కలిసి రావాలని సీఐ గంగాధర్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్ పర్సన్ లీలా లక్ష్మారెడ్డి సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు జీవితాలను చిత్తు చేస్తాయని, యువత వాటికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌తో ఆరోగ్యాలు, కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతాయని, అనేక అనర్థాలు జరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, ఎస్ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, ఏఎస్ఐ బాల్‌రెడ్డి, హెచ్ఎంలు జంగయ్య, అరుణ, జైసన్, తిరుపతి, ఐసీడీఎస్ సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

మాడ్గుల: దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించాలని ఎంఈఓ సర్దార్ నాయక్ సూచించారు. గురువారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని అవురుపల్లిలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగించే వారి జీవితం నాశనం అవుతుందని, వారు భవిష్యత్తును కోల్పోతారని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

యాచారం: విద్యార్థులు చెడు అలవాట్లకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని యాచారం సీఐ నందీశ్వర్‌రెడ్డి సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గునుగల్ ఆదర్శ పాఠశాల, యాచారం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసీ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



మాడ్గుల: అవురుపల్లి ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

పాత బస్టాండ్‌కు బస్సులు రప్పించండి



డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నేతలు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం పాత బస్టాండ్ వరకు బస్సులను నడిపించాలని ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రాకేష్‌కు బీజేపీ నేతలు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు ముత్యాల మహేందర్ మాట్లాడుతూ.. కొత్త బస్టాండ్‌ను నిర్మించిన అనంతరం కొన్ని గ్రామాల బస్సులు పాత బస్టాండ్‌కు రావడం లేదన్నారు. కేవలం నగరానికి వెళ్లే బస్సులు మాత్రమే వచ్చేవని.. ఇప్పుడు అవి కూడా సక్రమంగా రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర పట్టణం విస్తరించి ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పాత బస్టాండ్ వరకు బస్సులను నడిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ రాఘవేంద్రస్వామి, నాయకులు శ్రీను, సంతోష్, అనిల్, విజయ్, రూపక్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో వసతుల కల్పనకు కృషి



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గీత

ఆమనగల్లు: మార్కెట్ యార్డులో రైతులకు మెరుగైన వసతులు అందించేందుకు వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత చెప్పారు. పట్టణంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. మార్కెట్ యార్డులో అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలో నిధులు మంజూరు చేయించి పనులు చేపడతామని చెప్పారు. ఇప్పటికే మార్కెట్ యార్డులో రూ.62 లక్షలతో 8 దుకాణాల సముదాయం నిర్మించినట్లు తెలిపారు. ఈ నెల 27న దుకాణాల సముదాయాన్ని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డిలు ప్రారంభిస్తారని వివరించారు. సమావేశంలో వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనంతరెడ్డి



మాట్లాడుతున్న అనంతరెడ్డి

మొయినాబాద్‌రూరల్: నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎండీ అమ్జద్ సోదరులు హాజీ, అఫీద్, తాజ్, అహ్మద్, అష్రఫ్, సమ్మద్ కలిసి స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ఆటోమొబైల్ షాపును ప్రారంభించారు. యువతీ యువకులు ఉద్యోగాలు రాలేవని నిరాశ చెందకుండా స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఆటోమొబైల్ షాపు వాహనాదారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హరిశంకర్, నాయకులు పాల్గొన్నారు.

మైనింగ్ పనులు ఆపాలని వినతి

రేకులకుంట తండావాసుల విజ్ఞప్తి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

కడ్తాల్: మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామ సమీపంలో సర్వే నంబర్ 97లో చేపట్టిన అక్రమ మైనింగ్ పనులను నిలిపి వేయాలని రేకులకుంట తండాకు చెందిన గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆందోళన చేపట్టి, తహసీల్దార్ ముంతాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాంనుతల, సాలార్‌పూర్, ఎడవెల్లి మూడు గ్రామాల అటవీ శివారులలో తప్పుడు సర్వే చేసి మైనింగ్ పర్మిషన్ తెచ్చుకున్నారని ఆరోపించారు. రాంనుంతల, ఎడవెల్లి గ్రామాలకు సంబంధించిన ఫారెస్ట్ భూములను సర్వే చేయించి, హద్దులు నిర్ణయించాలని కోరారు. కంపెనీ ఏర్పాటు సమయంలో అధికారులు అభ్యంతరం తెలిపారని, తప్పుడు ఎన్‌ఓసీ, కోఆర్డినస్ సమర్పించి అనుమతులు తెచ్చుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు నరేశ్‌నాయక్, రాజు, భాస్కర్, రాజా, గణేశ్, బీచ్యా, తులసీరాం, హన్య, జమాని, సీత, కమ్లీ, జంప్లీ, లలిత తదితరులు ఉన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రాంచంద్రయ్య

కేశంపేట: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రాంచంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలో వివిధ జీపీల్లో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ఆయన మండల ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు పెండింగ్ వేతనాలను అందించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని తొలగిస్తూ జీఓ 51ని సవరించాలని కోరారు. కార్మికులు మృతి చెందింతే పది లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటుగా దహన సంస్కారాలకు 30వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 8 గంటల పనిదినం పాటించాలని కోరారు. కార్యక్రమంలో రవి, పద్మమ్మ, పారేష, రోశయ్య, రాములు, బుక్షమయ్య, జంగయ్య పాల్గొన్నారు.

సాయిచంద్ విగ్రహావిష్కరణకు తరలిరండి



ఆమనగల్లు: వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు: తెలంగాణ ఉద్యమంలో దివంగత సాయిచంద్ అందించిన సేవలు మరువలేనివని ఆమనగల్లు జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు అనురాధ అన్నారు. ఈనెల 29న నిర్వహించే సాయిచంద్ విగ్రహావిష్కరణకు తరలిరావాలని ఆమె కోరారు. పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా అమరచింత గ్రామంలో ఈనెల 29న నిర్వహించే సాయిచంద్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంతో పాటు తెలంగాణ పునర్నిర్మాణంలో సాయిచంద్ విశేషమైన సేవలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్, నాయకులు నిరంజన్‌గౌడ్, శ్రీనునాయక్, రాములుయాదవ్, సయ్యద్ ఖలీల్, బాలస్వామి, వెంకటేశ్, రమేశ్‌నాయక్, శివకుమార్, యాదయ్య, ప్రసాద్, మహేశ్, గణేశ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కడ్తాల్: తెలంగాణ ఉద్యమంలో దివంగత సాయిచంద్ పోషించిన పాత్ర మరువలేనివని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ అన్నారు. తన ఆట పాటలతో ఉద్యమంతో పాటు, తెలంగాణ పునర్నిర్మాణంలో విశేషమైన పాత్ర పోషించారన్నారు. గురువారం మండల కేంద్రంలో సాయిచంద్ విగ్రహావిష్కరణ సంబంధించిన వాల్‌పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్‌గుప్తా, లక్ష్మీనర్సింహారెడ్డి, వీరయ్య, లచ్చిరామ్‌నాయక్, రామకృష్ణ, లాయక్‌అలీ, చంద్రమౌళి, మహేశ్, వినోద్, గోపాల్, లక్ష్మయ్య దాసు, శ్రీకాంత్, రవి, రాంచంద్రయ్య, మహేశ్‌రాథోడ్, పాండు, మహేశ్, సురేశ్, శివ, మల్లేశ్, సురేశ్ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి



యాచారం: సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

ప్రత్యేకాధికారుల సమీక్ష సమావేశాలు

ఆమనగల్లు: వివిధ పథకాలు, కార్యక్రమాల అమలులో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి, ఏడీఏ శోభారాణి సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులంతా నిర్మాణాలు చేపట్టేలా చూడాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ కుసుమమాధురి, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, ఈజీఎస్ ఏపీఓ మాధవరెడ్డి, మండల వైద్యాధికారి మంజుల, ఎక్సైజ్ ఎస్ఐ అరుణ్‌కుమార్, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఐకేపీ ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటికి ఇబ్బందులు ఉండొద్దు

కడ్తాల్: మండల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రత్యేకాధికారి బానోతు కేశురామ్ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్లపై చెత్తకుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో అంతర్గత రోడ్లపై పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. తాగు నీటి పైపులైన్లు లీకేజీ లేకుండా మరమ్మతులపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, ఏవో శ్రీలత, ఎంపీఓ లాలయ్య, ఏపీఓ లలిత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

యాచారం: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఏ మాత్రం నిర్లక్ష్యం తగదని మండల ప్రత్యేకాధికారి మాధవరావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాల్‌లో గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరవుతున్న నిధులు ద్వారా చేపట్టే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. సంక్షేమ పథకాల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్యపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ రాధారాణి, మండల పంచాయతీ అధికారి శ్రీలత, ఈజీఎస్ ఏపీఓ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి



కడ్తాల్: అధికారులతో సమావేశమైన ప్రత్యేకాధికారి

బాధ్యతల స్వీకరణ



రాధారాణి

యాచారం: యాచారం మండల ఎంపీడీఓగా రాధారాణి గురువారం బాధ్యతలు చేపట్టారు. జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి ఆమె బదిలీపై వచ్చారు. రెండు నెలల కింద ఎంపీ డీఓ నరేందర్‌రెడ్డి బదిలీ కావడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తానని, అభివృద్ధి పనుల్లో వేగవంతం పెంచుతానని రాధారాణి అన్నారు.

కబ్జాకు గురైన ప్లాట్లను విడిపించాలని వినతి

నందిగామ: మండల పరిధిలోని మోత్కులగూడలో కబ్జాకు గురైన ప్లాట్లకు వెంటనే సర్వే చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతూ గ్రామస్తులు గురువారం స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మోత్కులగూడలో గత 25 ఏళ్ల క్రితం ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు అప్పటి ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చిందని తెలిపారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వాటిని కబ్జా చేశాడని ఆరోపించారు. కబ్జాకు గురైన ప్లాట్లను మ్యాప్ ఆధారంగా సర్వే చేసి, గతంలో ప్లాట్లు కేటాయించిన లబ్ధిదారులకే ఇవ్వాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

బాల్య మిత్రుల ఔదార్యం



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

ఆమనగల్లు: తమతో పాటు కలిసి చదివి, ఆడుకున్న మిత్రుడి అకాల మరణం ఆ బాల్య మిత్రులను కలచి వేసింది. ఆ క్రమంలోనే తలో చెయ్యి వేసి తమ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. పట్టణానికి చెందిన నారమోని మల్లేశ్ ఈ నెల 5న నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చెర్కూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను గురువారం మల్లేశ్‌తో కలిసి పదో తరగతి చదివిన మిత్రులు పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులో సైతం అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు శ్రీనివాస్, సురేశ్‌గౌడ్, కృష్ణయాదవ్, చెన్నకేశవులు, వెంకటేశ్, అజీం, నాగేందర్, నవీన్, శ్రీశైలం, మణిపాల్‌నాయక్, అజార్, ప్రకాశ్, శ్యాంసుందర్, శ్రీనాథ్, అల్లాజీ, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాజ్‌వే పనుల పరిశీలన



కాజ్‌వే నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ మాధురి

ఆమనగల్లు: మండలంలోని మంగళపల్లి గ్రామ సమీపంలో మంగళపల్లి–చెన్నారం గ్రామాల మధ్య వాగుపై నిర్మిస్తున్న కాజ్‌వే నిర్మాణ పనులను గురువారం ఎంపీడీఓ కుసుమ మాధురి పరిశీలించారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, సకాలంలో పూర్తి చేయాలని ఆమె కోరారు. అనంతరం గ్రామ సమీపంలో వాగులో ఉన్న ఇసుకను పరిశీలించారు.